# జనమాలి

## ఒక ఆదర్శ ఐ.ఏ.ఎస్. అధికారి అంతరంగం

కళక్టర్




డా॥ పి.వి. రంగనాయకులు

పాంజియ ప్రచురణలు
తిరుపతి

# జనమాలి

ఒక ఆదర్శ ఐ.ఏ.ఎస్. అధికారి అంతరంగం

రచన : డా॥ పి.వి. రంగనాయకులు, పిహెచ్.డి.

© రచయిత

ప్రచురణ : పాంజియ, తిరుపతి

వెల : రూ. 100/-

ప్రతులు : 1000

ప్రథమ ముద్రణ : ఏప్రెల్, 2018

ప్రతులకు : N.L.K. Srinatha
# A-2, Silams Residency
Road No.5, Jawahar Nagar
Kavadiguda, Hyderabad-500 020
Mobile : 89197 13955

ముఖచిత్రం : శేఖర్, నల్లగొండ మరియు
రమణ, విజయవాడ

ముద్రణ : రమణ ఆర్ట్ & పబ్లిషర్స్
విజయవాడ
సెల్ : 98481 74944

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | కృతజ్ఞత | 4 |
| 2. | అవిశ్రాంత సేవకుడు... | 6 |
| 2. | నందివెలుగులు | 9 |
| 3. | ముక్తి వ్యక్తిత్వం | 15 |
| 4. | ఓలేటి ఒడ్డున... | 21 |
| 5. | పనిరాముడి ఉద్యోగ పర్వం | 35 |
| 6. | శభాష్ కలెక్టర్ | 56 |
| 7. | దేవదేవుని కొలువులో | 82 |
| 8. | భరతవాక్యం | 103 |
| 9. | గుర్తుకొస్తున్నది మరో కథ... | 108 |
| 10. | ఆప్తవచనాలు | 112 |
| | అ) మధువాకం | 113 |
| | ఆ) మీరు మా స్ఫూర్తి | 115 |
| | ఇ) సత్యవాక్కు | 121 |
| | ఈ) అక్షర యాత్ర | 124 |
| | ఉ) కళక్టర్ | 131 |
| | ఊ) హృదయస్పందన | 136 |

# నంది వెలుగులు

**I.A.S.** పేరు చివర అందమైన ఆభరణంలాంటి ఈ మూడక్షరాలు అధికారానికి, ఠీవికి, కార్యనిర్వహణా సామర్థ్యానికి కొండగుర్తుగా కనిపిస్తాయి. ఈ పదవిలో అధికారాలు, బాధ్యతలు సమానంగా ఉన్నా ఇందలి సౌకర్యాలు, ప్రత్యేక హక్కులు అందరినీ ఆకర్షిస్తాయి. లక్షలాది మంది యువతీ యువకులు ఈ మూడక్షరాలను తమ పేర్ల చివర చేర్చుకోవటానికి అవిశ్రాంతంగా శ్రమిస్తుంటారు. కానీ కొందరికే ఆ సాఫల్యత లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల పాలన కేవలం 300 మంది ఐ.ఏ.ఎస్‌ల కనుసన్నలలో జరుగుతున్నదంటే మీరు నమ్మగలరా?

భారత దేశ పరిపాలన చక్రంలో చట్టసభలకు, వాటి ప్రతినిధులకు మొదటి స్థానమున్నా, కార్యనిర్వహణ బాధ్యత మాత్రం అధికారులదే. రాజకీయ నాయకులు అనగా చట్టసభ సభ్యులు, న్యాయ స్థానాలు మరియు పత్రికా రంగం పర్యవేక్షణలో ప్రభుత్వ యంత్రాంగం పరిపాలిస్తుంటుంది. అందువల్ల పాలన పరిపాలనగా, పరిపాలన సుపరిపాలనగా కావటానికి ప్రభుత్వ యంత్రాంగం, దాని పాలనా పగ్గాలను పట్టుకొన్న ఐ.ఏ.ఎస్ వ్యవస్థ దేశానికి కీలకంగా మారింది.

ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వ పరిపాలన ఎలా ఉంది అని ప్రశ్నిస్తే "మంచి పనికి ప్రోత్సాహం లేదు, చెడ్డ పనులను నిలువరించే తత్వం లేదు. నిష్కపటంగా పని చేసేవారు ఏకాకులుగా మిగిలిపోతారు, చేయాల్సిన పని చేయకుండా జీతం పొందుతూ వృత్తి ధర్మం పాటించని వారు భరోసాతో జీవిస్తుంటారు" అనే సమాధానాలు వస్తాయి. నిజమే నీతిగా, నిజాయితీగా, నిష్కపటంగా పని చేసే అధికారులు అరుదైన ఈ రోజుల్లో వారి గురించి మన పిల్లలకు, సమాజానికి చెప్పకపోతే సమాజానికి హితం చేసిన వారమెలా అవుతాము? మంచి వాడు గొప్పవాడయినా, గొప్పవాడు మంచివాడయినా లోకానికి మేలు

# ముక్తి వ్యక్తిత్వం

ఆయుర్వేద శాస్త్రం మానవ ప్రకృతిని, నైజాన్ని వేలాది సంవత్సరాలు పరిశీలించి, పరిశోధించి, విశ్లేషించి దోష, ధాతు ప్రకృతులను వివరించింది. ప్రసిద్ధ ఆయుర్వేద గ్రంథం చరక సంహిత, విమాన స్థానంలో అస్థి ధాతు సారంగా కల మనుజుల శారీరక మానసిక లక్షణాలను గురించి చరకుడు ఇలా చెప్పాడు.

*తే మహోత్సాహః క్రియావంతః క్లేశసహ సారస్థిరశరీరా భవంతి ఆయుష్మంత శ్చ ।*

అస్థిధాతు సారం కలవారు ఎల్లపుడు ఉత్సాహభరితులై ఉండి, క్రియా వంతంగా ఉంటారు. అనగా ఉత్సాహంతో కర్తవ్య నిర్వహణ సాగిస్తుంటారు. వారు కష్టాలను నిబ్బరంతో ఓర్చుకుంటారు. వారి శరీరం బలంతో కూడి ఉండి చాలా స్థిరంగా ఉంటుంది. అంతేకాక వీరికి సుదీర్ఘ ఆయుష్షు ఉంటుంది.

మజ్జాధాతుసారం గురించి సుశ్రుతుడు తను రచించిన సుశ్రుత సంహిత సూత్రస్థానంలో ఇలా వివరించారు.

*అకృశముత్తమబలం స్నిగ్ధ గంభీర స్వరం సౌభాగ్యోపపన్నం మహానేత్రం చ మజ్జా ।*

మజ్జాధాతువు పుష్కలంగా కల వీరు నిండైన శరీరాకృతి కలిగి ఉత్తమ బలం కలిగి ఉంటారు. వారి వాచకం స్నిగ్ధంగా, గంభీరంగా ఉంటుంది. వీరి నేత్రాలు విశాలంగా ఉండి నిండైన సౌభాగ్యం కలిగి ఉంటారు.

వాత, పిత్త, కఫములనే మూడు దోషములయతే వారిలో కఫ ప్రకృతి కలవారు శాంతిశీలురుగా, పిత్త ప్రకృతి కలవారు మేధావులుగా ఉంటారు. ముక్తేశ్వరరావులో కఫానుబంధ పిత్త ప్రకృతి గోచరిస్తుంది. మానవశరీరాన్ని ఏడు ధాతువులు నిర్మిస్తాయి. అని రస, రక్త, మాంస, మేదో, అస్థి, మజ్జ, శుక్ర ధాతువులు. ఒక్కొక్కరిలో ఒక్కో ధాతువు ప్రబలంగా ఉండవచ్చు. ముక్తేశ్వరరావులో

# ఓలేటి ఒడ్డున...

నాగరికత నదులు చెంత వేళ్ళూనుకుంటుంది. కృష్ణ పేరుతో స్థిరపడిన కన్నబెన్న నది ఆంధ్రసంస్కృతి వికాసానికి జీవ జలాన్ని అందించింది. ఈ నది ఒడ్డున వెలసిన ప్రాచీన నాగరికతా కేంద్రాలు విజయపురి, నాగార్జున కొండ, అమరావతి, భట్టిప్రోలు తెలుగు సంస్కృతికి జన్మ స్థలాలు. తెలుగు లిపి భట్టిప్రోలు బ్రాహ్మి లిపి నుండే పరిణామం చెందింది. ద్రవిడ భాషలను లిపి బద్ధం చేసిన బ్రాహ్మి అక్షరాలు భట్టిప్రోలు చరిత్రను, తెలుగు లిపి చరిత్రను, ప్రాచీనతను ప్రదర్శిస్తున్నాయి. 2000 సంవత్సరాల కాల ప్రవాహంలో మన భాష పరిణామాన్ని అర్థం చేసుకోవటానికి సహాయపడుతున్నాయి భట్టిప్రోలు బ్రాహ్మి శాసనాలు. అతి పెద్ద బౌద్ధ స్థూపంకూడా భట్టిప్రోలు ప్రాచీనతను, ఔన్నత్యాన్ని చాటుతుంది. ఇంత గొప్ప చారిత్రక పట్టణానికి 4 కి.మీ. సమీపంలోనేకల ఓలేరు గ్రామం, ఆ పరిసరాలకు పట్టణమైన రేపల్లె మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు సాంస్కృతికంగా ముందు వరుసలో ఉన్నాయి. ఎందరో మహానుభావులు అక్కడ జన్మించారు. రెండువేల సంవత్సరాలకు పూర్వమే శాతవాహన సామ్రాజ్యం దేశాన్ని తన ఏలుబడిలోకి తెచ్చుకోకముందే కుబీరక రాజు పరిపాలనలో ఉన్న ఈ ప్రాంత ప్రాచీనత ఇంకా చరిత్ర వెలుగులోకి రావాల్సి ఉంది.

కృష్ణ ఒడ్డున ఒకప్పటి రేవుపల్లె నేడు రేపల్లె పట్టణమయింది. ఈ ప్రాంతంలోని కైతేపల్లె గ్రామ వాస్తవ్యులు షంషేర్ 1956లోనే ఆస్ట్రేలియాలో జరిగిన ఒలింపిక్స్ ఆటలలో పాల్గొన్నారు. అతను ప్రసిద్ధ ఈతగాడు. వెంట్రుక వాసిలో పతకం జారిపోయినా దేశానికే వన్నె తెచ్చాడు షంషేర్. రేపల్లెకు చెందిన నల్లూరి భరత్ బ్రిటిష్ సినిమా మరియు టెలివిజన్ పరిశ్రమలో గొప్పపేరు సంపాదించాడు. అతను నిర్మించిన లైఫ్ ఆన్ మార్స్, ఔట్ కాస్ట్స్ మొదలైన డాక్యుమెంటరీలు బిబిసిలో ప్రసారమయ్యాయి. ప్రఖ్యాత తెలుగు సినిమా దర్శకుడు ఫాల్కె అవార్డు

# పనిరాముడి ఉద్యోగ పర్వం

ఆ ఊరి దొర ఈ ఊరి తలారి కావచ్చు. కానీ ఉద్యోగి ఎక్కడైనా అధికారే. నిరుద్యోగికి ఉద్యోగం వచ్చిందని వార్త తెలియగానే అంతులేని ఆనందం కలుగుతుంది. కానీ ఉద్యోగి 30 సంవత్సరాల పాటు ఒకే పని చేస్తూంటే అలసత్వం, అనాసక్తి పెరుగుతాయి. ఉద్యోగం, కార్యాలయం మారినా నూతన ఉత్సాహం కలుగుతుంది. చాలా తక్కువ మందికి మాత్రమే కొత్తకొత్త బాధ్యతలు నెరవేర్చే అవకాశం కలుగుతుంది. ఐ.ఎ.ఎస్. అధికారులు ఆ విధంగా అదృష్టవంతులు. వైవిధ్యంతో కూడిన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తుంటారు. నిజాయితీగా, నిక్కచ్చిగా పనిచేసేవారు తరచూ సంచార జీవితం గడపాల్సివస్తుంది. అంటే ఒక చోట కుదురుగా ఉండనీయరు.

పనిమంతుడికి జీవితంలో పనికి లోటుండదు, సమయం చాలదు. ఆ విధంగానే ప్రారంభమయింది ముక్తేశ్వరరావు ఉద్యోగ జీవనం. యువకుడిగా ఉన్నప్పుడు అన్ని రకాల ఉద్యోగాలకూ ప్రయత్నం చేశారు. ఒకసారి సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నియామకాల పరీక్షలకెళ్ళారు. అయితే పరుగులో కాలు బెనకటంతో వెనుతిరగాల్సి వచ్చింది. యుక్త వయసులో చిన్న ఉద్యోగం లభించినా దానితో తృప్తి పడలేదు. వాణిజ్య పన్నులశాఖ ఉన్నతాధికారి అయినా తన లక్ష్యాన్ని గమ్యాన్ని నిర్దేశించుకున్నారు. ముందుగా ఎ.సి.టి.ఓ. గా మంగళగిరిలో పని చేశారు. ఆ సమయంలోనే వ్యాపారస్తులను, వాహన యజమానులను బెంబేలెత్తించారు. మచిలీపట్నంలోనే ఉప వాణిజ్య పన్నుల అధికారిగా పొందిన శిక్షణను పూర్తిగా వినియోగించారు ఉద్యోగంలో. ఆ తరువాత 1986లో గ్రూప్ 1 పరీక్షలో వాణిజ్య పన్నుల అధికారిగా నియమించబడి మల్కాజ్గిరి, భువనగిరిలో పనిచేశారు. ఆసమయంలోనే వాణిజ్య పన్నుల గురించి రెండు పుస్తకాలు రచించారు. తెలుగు భాషలో వాణిజ్య పన్నుల గురించిన ప్రామాణిక గ్రంథాలివి.

# శభాష్ కలెక్టర్

అపుడపుడే భారతదేశానికి స్వతంత్రమొచ్చిన తొలి రోజులు. ఏలూరు ప్రాంతంలో ఒక రైలు మార్గం, రహదారి కూడలి దగ్గర రైలు వస్తున్నందున రైలుగేటు వేశారు. రహదారిపై వాహనాలు రైలు వెళ్ళిపోయే వరకు వేచి ఉండాలి. ఈ దృశ్యం భారతదేశమంతా ఇప్పటికీ కనిపిస్తుంది. రైళ్ళు ప్రాధాన్యం కావున రహదారిపై ట్రాఫిక్ ఆగాల్సిందే. అంతలో ఒక ప్రభుత్వ వాహనాల వరుస వచ్చి రైల్వేగేటు దగ్గర ఆగింది. ఒక వాహనం లోంచి ఒక బంట్రోతు దిగి రైల్వేగేటు వేసిన వాచ్‌మన్ దగ్గరకు వెళ్ళి, "అయ్యా, ఆ వాహనంలో గవర్నర్‌గారు ఉన్నారు. గేటు తీస్తే వెళ్ళి పోతాం అన్నాడు". ఆ రైల్వే ఉద్యోగి "మేము రైల్వేగేటు కలెక్టర్ వచ్చినా తీయమండి. రైలు వెళ్ళనీయండి" అన్నాడు.

కలెక్టర్ ఉద్యోగానికి లభించే గౌరవం అది. కలెక్టర్ అంటే ఒక జిల్లాకు రారాజు. భారత దేశంలో 700కు పైగా జిల్లాలున్నాయి. చరిత్రలో సంస్థానాలుగా ఇప్పుడు జిల్లా కలెక్టరు ఒక్కో ప్రాంతాన్ని పరిపాలిస్తున్నారు. అయితే కలెక్టర్లు అందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనా యంత్రాంగానికి అధినేతలు, ప్రతినిధులు, మార్గదర్శకులు. సహజంగానే వారికి పని ఒత్తిడి అధికంగా ఉంటుందని అందరూ భావిస్తారు. ఉంటుంది కూడా. అయితే, పని ఎక్కువగా చేసేది కిందిస్థాయి ఉద్యోగులే. వీరిపై పర్యవేక్షణే కలెక్టర్‌కు పెద్ద విధి. 70 నుంచి 80 శాతం పనులు క్రిందిస్థాయి ఉద్యోగుల చక్కటి విధి నిర్వహణతో పూర్తయితే, కొన్ని నిర్ణయాలను కలెక్టర్ తీసుకోవాల్సి ఉంటుంది. వీరి ఎక్కువ సమయం పర్యవేక్షణలో, సమావేశాల్లో, ప్రోటోకాల్ విధుల్లో, చరవాణితో గడచిపోతుంది.

'కలెక్టర్' ఉద్యోగం ఉన్నతమైనదని, గొప్పదని భారతీయుల అభిప్రాయం, బ్రిటీష్ వారి హయాంలో సృష్టించబడిన ఈ ఉద్యోగం ఇన్నాళ్ళుగా పరిపాలనకు

# దేవదేవుని కొలువులో

కృష్ణమ్మ ఒడ్డున జన్మించిన ముక్తేశ్వరరావుకు స్వర్ణముఖి ఒడ్డున కల తిరుపతి ఇష్టమైన ప్రాంతం. తిరుమల తిరుపతి దేవస్థానములతో అతని అనుబంధం విడదీయ రానిది. తన ఉద్యోగ సమయాన్ని కూడా ఈ సంస్థలోనే ఎక్కువ కాలం గడిపారు. 1996లో దేవస్థానం ఎస్టేట్ ఆఫీసర్‌గా, 2004లో సంయుక్త కార్యనిర్వహణాధి కారిగా (JEO), 2015 నుంచి ప్రాజెక్టుల ప్రత్యేక అధికారిగా, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శిగా ఇలా అనేక పదవులకు వన్నె తెచ్చిన నిఖార్సయిన అధికారి ముక్తేశ్వరరావు. తిరుమల తిరుపతి దేవస్థానములు ఏర్పడక ముందు ఆలయాలను పర్యవేక్షించిన హాథీరాంజీ మఠానికి కూడ 1997లో ముక్తేశ్వరరావు కస్టోడియన్‌గా పనిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి బదిలీ కాక మునుపు చిత్తూరు జిల్లాలో మదనపల్లి రెవెన్యూ విభాగానికి RDO గా పనిచేశారు. ఇన్ని సంవత్సరాల అనుబంధంతో ముక్తేశ్వరరావుకు చిత్తూరు జిల్లా ప్రజలతోను, తిరుమల తిరుపతి దేవస్థానంతోను ప్రత్యేక అనుబంధం ఏర్పడింది.

కలియుగ ప్రత్యక్షదైవంగా భావించబడే దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామి. తిరుమలకే ప్రత్యేకంగా సంయుక్త కార్యనిర్వహణాధికారిగా 2004లో నియమింప బడి, ఒకరోజు తర్వాత దిగువ తిరుపతిలో తి.తి.దే. సంస్థలకు జె.ఈ.ఓ.గా నియమించ బడ్డారు. ఆ బదిలీవల్ల తి.తి.దే కి చెందిన అనేక సంస్థల, విద్యాలయాల నిర్వహణను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు ముక్తేశ్వరరావు.

ఏ సంస్థ అయినా ఆ సంస్థ ఉద్యోగులు నిబద్ధతతో పని చేస్తేనే ఆ సంస్థ పని విధానం బావుంటుంది. తి.తి.దే. ఉద్యోగస్తుల పనివిధానం మెరుగు పరచటం ముక్తేశ్వరరావు ప్రథమ కర్తవ్యం అయింది. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు నింపటంలో ఏ మాత్రం ఒత్తిళ్ళకు, పలుకుబడులకు లొంగకుండా అర్హత, ఉత్సాహం, నిజాయితీ మెదలైన లక్షణాలను పసిగట్టి పోటీ పరీక్షల ద్వారా వందలాది ఉద్యోగాలు

# భరతవాక్యం

ముక్తేశ్వరరావుకు చిన్నతనం నుంచి నాటక రంగంలో ఆసక్తిని వారి తండ్రి కాశీ విశ్వనాథశాస్త్రి కలిగించారు. ఆస్తిపాస్తులు ఆయన వారసత్వంగా ఇవ్వలేకపోయినా జన్యువులను వారసత్వంగా స్వీకరించిన ముక్తేశ్వరరావు 60 సంవత్సరాల వయసులోనూ, దేవాదాయ శాఖ కమీషనర్‌గా పనిచేస్తూ శ్రీశైలం దేవస్థానం రూపొందించిన 'శివలీల' షార్ట్‌ఫిలింలో శివుని పాత్రలో ప్రత్యక్ష మయ్యారు. 30 సంవత్సరాల పాటు ఉద్యోగంలో బిజీబిజీగా గడిపిన ముక్తేశ్వర రావుకు నాటక సినిమారంగాల్లో పని చేయటానికి సమయం చిక్కలేదు. ఓలేరు గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పెద్దపులివర్రు గ్రామం ప్రఖ్యాత దర్శకులు విశ్వనాథ్ గారి స్వంత ఊరు. ఇద్దరూ సమీప గ్రామస్థులైనా వీరు చాలా సంవత్సరాల తరువాత కలుసుకున్నారు. శంకరాభరణం రోజుల్లోనే ముక్తేశ్వర రావు పరిచయం అయ్యుంటే ఎన్నో పాత్రల ద్వారా ప్రేక్షకులకు అతన్ని పరిచయం చేసేవాణ్ణి అనేవారు విఖ్యాత దర్శకుడు విశ్వనాథ్ గారు. అయినా, ముక్తేశ్వరరావు గారి నాటకరంగ నైపుణ్యం అతని వ్యక్తిత్వాన్ని అమోఘంగా తీర్చిదిద్దింది. నాటకరంగ ఉద్యేశ్యం కూడ అదే, మనిషిలోని సృజనాత్మకతను వ్యక్తీకరణను ఇతరులను ఆదరించేదిగా, అందరినీ ఆకట్టుకునేదిగా ఉండటం. ఆ విధంగా నాటక రంగ పరిచయం ముక్తేశ్వరరావుకు ఎంతో మేలు చేసింది.

ముక్తేశ్వరరావు జీవితంలోని అనేక ఘట్టాలు నాటక రంగ స్నేహితుల వల్ల ప్రభావితమయ్యాయి. ముక్తేశ్వరరావు మిత్రుడయిన దీక్షిత్ సినీనటులు, నాటక రంగంలో అపార అనుభవం కలవారు. నేటికి వీరిమధ్య నాటక రంగం గురించి లోతైన చర్చలు జరుగుతుంటాయి.

ముక్తేశ్వర్ ఇష్టాలు, అయిష్టాలు వారి కుటుంబ సభ్యులకు, మిత్రులైన మాకు బాగా తెలుసు. ఆహార ప్రియుడైన ముక్తేశ్వరరావుకు దోసకాయ పప్పు,



**అయ్యలరాజు మధుసూదన్**

గ్రేడ్-1 కార్యనిర్వాహక అధికారి
పంచాయతిరాజ్
గాజులమాండ్యం, చిత్తూరు జిల్లా

# మధువాకం

నందివెలుగు ముక్తేశ్వరరావు నా మార్గదర్శి. నేను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖలో కార్యనిర్వహణాధి కారిగా పనిచేస్తూ ప్రజా పరిపాలన అంశాలను లోతుగా అర్థం చేసుకోవటానికి దోహదం చేసింది ముక్తేశ్వరరావు గారి మార్గదర్శకత్వమే. సార్ పరిపాలనా విధానంలో చాలా గొప్ప అంశం మనిషికి విలువ నివ్వటం. అధికారులు సందర్శకులను చులకనగా చూడటం పరిపాటి అయితే ముక్తేశ్వరరావు గారు హ్యూమన్ డిగ్నిటీకి ఎక్కడా భంగం కలిగించకుండా అందరితో మన్ననగా ప్రవర్తించటం నన్ను అమితంగా ఆకట్టుకుంది. ఇది ప్రతి మనిషికి ఉండాల్సిన ప్రాథమిక లక్షణం. ప్రజాస్వామ్యానికిదే మొదటి మెట్టు.

సార్ పనిచేసిన ప్రతిచోటా రైతులు, కూలీలు, ఆరోగ్య కార్యకర్తలు, కళాకారులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక గ్రూపులు, మేధావులు ఇలా అన్ని వర్గాలతో కలసి మెలసి పనిచేయటం గొప్ప అంశం. ప్రజా పరిపాలనలో గొప్ప రహస్యం కూడ ఇదే. అలాగే సార్‌కు మల్టిడిసిప్లినరీ అప్రోచ్ బలంగా ఉంది. ఒక సమస్యను పరిష్కరించటానికి అనేక కోణాల నుంచి సమస్యను పరిశీలించటం, వివిధ రంగాల నుంచి సమాచార సేకరణ చేయటం మొదటి ఎత్తు. అనగా సార్‌ది ఇనక్లూజివ్ అప్రోచ్ అందరినీ కలుపుకొని పనిచేసే తత్వం. ఒక పని ఫలితం ఎలా ఉంటుందో ముందే అంచనా వేస్తారు. అది అందరికీ ఆమోద యోగ్యంగా ఉంటుంది. ఫలితాలు నాలుగు కాలాలపాటు నిలబడేట్లుగా ఉంటాయి.



# మీరు మా స్ఫూర్తి

– **వంగీపురం స్వర్ణలత,** ఉపాధ్యాయిని,
గూటాల, పశ్చిమ గోదావరి జిల్లా.

నిజాయితీకి మారుపేరు, పనిలో చండశాసనుడు, అత్యంత నిక్కచ్చి మనిషి, తాను కష్టపడతాడు మనల్ని కష్టపెడతాడు (పనులు చేయించు కోవడంలో) ఇవి ముక్తసరిగా ముక్తేశ్వరరావుగారి గురించి మానాన్న గారి ద్వారా నేను విన్న మాటలు.

విలువలవిద్య పాఠ్యపుస్తక రచయితగా నేను ఎస్.సి.ఇ..ఆర్.టి. లో పని చేస్తున్న రోజులవి. తి.తి.దేవస్థానం విద్యార్థులలో సనాతన ధర్మం పట్ల అవగాహన కల్పించడానికి వారు రూపొందిస్తున్న శుభప్రదం పుస్తక తయారీకై మమ్మల్ని ఆహ్వానించడం జరిగింది. అది ముక్తేశ్వరరావు గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం. విలువలపై వివిధ సంస్థలు ప్రచురించిన పుస్తకాలను సమీక్షించి మా అభిప్రాయాలు తెలిపే వేదిక అది. అప్పుడే తెలిసింది, ఆయన ఒక విశ్రాంత ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ అని, నల్గొండలో కలెక్టరుగా పని చేసినపుడు అక్కడ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని. ప్రాథమిక పాఠశాల పిల్లలు సైతం ఇంగ్లీషులో కవితలు రాయడం, కథలు చెప్పడం రాష్ట్రంలోనే ఒక ప్రయోగాత్మక, అనుభవాత్మక అభ్యసనానికి నాంది పలికారని. కానీ ఆ రోజు ఆయన మమ్ముల్ని చిరునవ్వుతో ఆహ్వానించిన తీరు, మేము చెప్పిన ప్రతి అంశాన్ని ఎంతో సహనంగా వింటూ మా మాటలను గౌరవిస్తూ అంగీకరిస్తూ, అభినందిస్తూ, అవకాశమిస్తూ మాతో చర్చించిన తీరు చూస్తే మా నాన్నగారు చెప్పిన 'చండశాసనుడిలా' అన్న లక్షణం ఆయనలో నాకు కనిపించలేదు.

పదిహేను రోజులలో శుభప్రదం పుస్తకం పూర్తిస్థాయిలో, అంటే ముద్రణకు సిద్ధం చేసేలా తయారు చేయాలి. ఇది మా ముందు ఉంచిన లక్ష్యం. పాఠ్యపుస్తక తయారీలో అన్నీ దశలలో పాల్గొన్న మాకు ఇది చాలా సులభంగానే చేస్తున్నామని అనిపించింది. ఈ 15 రోజులూ మాకు ఒక యజ్ఞం. అప్పుడే మొదటిసారిగా ముక్తేశ్వరరావుగారి నాయకత్వం అంటే ఏమిటో ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరికింది. 'ఒక పనిని చేయబోయే ముందు ఆ పనికి తగిన సంసిద్ధత ఉండాలి



# సత్య వాక్కు

**– బి. సత్యనారాయణ**
ఎం.ఎ; ఎం.సి.జె; ఎం.ఫిల్
ఫ్రీలాన్స్ జర్నలిస్టు, విశాఖపట్టణం

కొందరు మంచివాళ్ళు, గొప్ప వాళ్ళు ఎప్పుడో, ఎక్కడో పుడతారు. వారి పుట్టుక అర్థం, పరమార్థం అప్పటికే నిర్ణయం జరిగి ఉంటుంది. ఆ కోవకు చెందిన వ్యక్తే నందివెలుగు ముక్తేశ్వరరావు గారు. అందరూ ఎంతో ఆత్మీయంగా సార్ అని పిలుచుకుంటారు. సార్ అంతటి వారు ఇంతటి వారని నేను కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే రచయిత డా॥ రంగనాయకులు గారు సార్ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు. ముక్తేశ్వరరావు గారి గురించి నాలుగు మాటలు పంచుకోండని రచయిత నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.

ముక్తేశ్వరరావు గారి వ్యక్తిత్వాన్ని విశ్లేషంచే స్థాయి, వయస్సు, హోదా, పరిజ్ఞానం నాకు లేవు. అయినా కొన్ని సంవత్సరాల పాటు సార్‌తో కలిసి ప్రయాణించిన వ్యక్తిగా నాకు కొన్ని జ్ఞాపకాలు, మరికొన్ని అనుసరించదగ్గ అనుభవాలు ఉన్నాయి. వాటిని అక్షర బద్ధం చేసే ప్రయత్నం చేస్తున్నా. ముక్తేశ్వరరావు గారి గొప్ప వ్యక్తిత్వానికి అద్దం పట్టే ఎన్నో ఘటనలకు నేను ప్రత్యక్ష సాక్షిని.

సార్‌లోని గొప్ప గుణం మానవత్వం. ముందు మనం మనుషలం.... ఆ తర్వాత అధికారులం. ఈ సూత్రాన్ని మనసా, వాచా, కర్మణా పాటించిన వ్యక్తి. మనుషులకు ప్రేమను పంచడం ఎలానో సార్ దగ్గరే అక్షరాభ్యాసం చేయాలి. హోదా ఏదైనా సరే జనం కోసం ఆలోచన చేయడం ఆయన నైజం. అధికారిగా పదిమందికి ఉపయోగపడేలా నిర్ణయాలు తీసుకోవడానికి ఆయనలోని సృజన, తెలివి, మానవత్వం– మంచితనం తరచూ పోటీ పడేవి. సార్ దృష్టిలో చింపిరి జుట్టు, మాసిన గడ్డం, ఒంటిపై వస్త్రం కూడా లేని వ్యక్తి అయినా ఒక్కటే. బెంజ్ కారులో సూటు, బూటు వేసుకుని దిగిన వ్యక్తైనా ఒక్కటే. ఆయన దృష్టిలో ఇద్దరూ అర్జీదారులే. వారి సమస్యల్లో న్యాయం ఉంటే ఎవరి సిఫారసు లేక పోయినా న్యాయం వాళ్ళ తలుపు తట్టేది. పట్టెడన్నం లేక పేదరికంలో మగ్గిపోతూ



# అక్షర యాత్ర

**- పోతపోలు రెడ్డప్ప**
విశ్రాంత ఉపాధ్యాయులు
మదనపల్లి

1995వ సంవత్సరం - సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమాలు మునిసిపాలిటీలలో జరుగుతున్నాయి. అప్పుడు మేమొక టీంగా జిల్లా స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే వాళ్ళం. మా టీములో నాతోపాటు కరీముల్లా, మునిచంద్ర, నారాయణ, మోహన, భూదేవి మదనపల్లెలో ఉండేవాళ్ళం. నీరుగట్టువారిపల్లె లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక కార్యక్రమమం ఉ ందని మమ్ములను రమ్మన్నారు. మునిసిపల్ కమీషనర్ గారు వచ్చారు ఆర్.డి.ఒ గారు వస్తానన్నారు. అప్పటికి పేరు మాత్రం విన్నాం. ఇంకా వ్యక్తిని చూడలేదు అక్షరాస్యతా కార్యక్రమాల్లో తనుముందు ఆర్.డి.ఒ గా పని చేసిన చోట చాలా వినూత్నంగా చేశారని మాత్రం వినివున్నాం. కార్యక్రమంలో మేము రాసుకుని రాగం కట్టుకున్న పాటలు పాడాం. ప్రసంగాలు ప్రారంభం. ఆర్.డి.ఒ. గారి ప్రసంగం. ప్రసంగం లాలేదు. నలుగురిలో కూర్చుని సంభాషిస్తున్నట్లుంది. ఆ స్థాయి అధికారుల్లో కొత్తదనం కనిపిస్తున్నట్లుంది. కలెక్టర్‌గా పనిచేసిన నాగార్జునగారు, సుబ్రమణ్యంగారు ఇప్పటికే సామాన్య ప్రజానీకంలో కలిసి పనిచేస్తున్నారు. ఈ ఆఫీసరేమో మాట్లాడేటప్పుడు మీరేం చేస్తారు? మీకేం కావాలి? లాంటి పదాలు వాడే చోట మనమేం చేద్దాం, మనకేం కావాలి అంటున్నారు!

కార్యక్రమానంతరం మమ్ములను పిలిచి అందరి పేర్లు అడిగి తెలుసు కున్నారు. తన బంగ్లాకు రమ్మన్నారు, వెళ్ళాం. కాంప్ ఆఫీస్‌లో కూర్చో బెట్టుకుని టీ యిచ్చి చాలా సేపు చాలా మాటలాడారు. పాటలు పాడించారు. మేం కూడా ఆఫీసు అనే బిడియం వదిలి, వారితో కొత్త అనుభూతిని పొందాం.

అధికారి ఎలాంటి వారో కార్యాలయ సిబ్బంది కోణానికి ప్రజల కారణానికి లేదా వుంటుంది. కనుక నేను ప్రజలవైపునుంచి మాటలాడు తాను. అప్పట్లో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Janamali**

* * *